ప్రజా సమస్యలు పరిష్కరించాలి

ప్రజావాణిలో దరఖాస్తులను స్వీకరిస్తున్న కలెక్టర్ సంతోష్

- **కలెక్టర్ బదావత్ సంతోష్**

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 17: ప్రజావాణిలో వచ్చే దర ఖాస్తులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన దర ఖాస్తులను అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం తోకలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంకోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందిస్తు వాటిని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నేటి ప్రజావాణికి మొత్తం 57 దర ఖాస్తులు రాగా వాటన్నింటికీ పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

జాతర ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలి

లింగాల, ఫిబ్రవరి 17: భౌరాపూర్‌లో నిర్వహించే చెంచుల జాతర ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని భౌరాపూర్ చెంచుపెంటను సందర్శించి జాతర ఏర్పాట్లను పరిశీలించి, పెంటలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా నెల 26న శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీభ్రమరాంబిక, మల్లిఖార్జున స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని చెంచుల సంస్కృతి సాంప్రదాయాలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన శాఖ అధికారి ఫిరంగి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి చిన్న ఓబులేసు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాయమాటలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు

వంగూరు, ఫిబ్రవరి 17: మాయమాటలతో ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు, మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ రాజేందర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం మండలంలో వారు బీఆర్ఎస్ నేతలతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడి పదిహేను నెలలు దాటిందని, ఇక వారిచ్చిన హామీల అమలు కోసం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని వారు హెచ్చరించారు.

ఆమన్‌గల్ రైతుధర్నాకు తరలిరండి..

రంగా డ్డి జిల్లా అమన్‌గల్ పట్టణంలో నేడు నిర్వహించే రైతుధర్నాకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్న నేపథ్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, రైతులు పెద్ద ఎత్తున హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. నాయకులు ప్రవీణ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, ఎల్లా గౌడ్ జీవన్, లక్ష్మన్, నాగేశ్, సత్యం, నిరంజన్, పరమేష్, జంగయ్య, శరత్, సాయిబాబు, సుమన్ పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, ఫిబ్రవరి 17: నేడు ఆమన గల్లు పట్టణంలో నిర్వహించే రైతు దీక్షకు మద్దతుగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు మండల బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు జంగిలి యాదయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సభకు మండల బీఆర్ఎస్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రైవేట్ పాఠశాలల తనిఖీ

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి17: పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలను సోమవారం ప్రత్యేకంగా రాష్ట్ర విద్యా శాఖద్వారా ఏర్పాటు చేసిన నాలుగు మానిటరీ బృందాలు తనిఖీ చేశారు. పాఠశాలలో సీసీఈ విధానం అమలు తీరు, విద్యార్థులకు ఫార్మటివ్ అసెస్ మెంట్, సమ్మెటివ్ అసెస్ మెంట్ మూల్యాంకనంలో విద్యార్థులకు వేసిన మార్కులను పరిశీలించారు. విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులు, తదితరాలను పూర్తిగా పరిశీలించారు. సీసీఈ అమలు తీరును పాఠశాలల ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మానిటరీ బృందాల అధికారులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

కొల్లాపూర్‌రూరల్, ఫిబ్రవరి 17: మండలంలోని ముక్కిడి గుండంలో ప్రజలకు అగ్ని ప్రమాదాల పై అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు వేసవి కాలంలో సంభవించే అగ్ని ప్రమాదాల గురించి ప్రజలకు వివరించారు. అడవులలోకి వెళ్లే సమయంలో అగ్నికి కారణమయ్యే వస్తువులు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. పాదయాత్రగా వెళ్లే స్వాములు తగిన జాగ్రత్తలు పాటించి అడవిలో అగ్ని ప్రమాదాలు జరగకుండా పాదయాత్ర కొనసాగించాలని అటవీ శాఖ అధికారులు కోరారు.

కార్యక్రమంలో ఫారెస్టు సెక్షన్ అధికారులు శివ కుమార్, జయరాజు, బీట్ అధికారులు కిరణ్ కుమార్, వాల్యానాయక్, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రణాళికతో చదివి మంచి మార్కులు సాధించాలి

మాట్లాడుతున్న డీఎస్పీ పల్లె శ్రీనివాసులు

- **డీఎస్పీ పల్లె శ్రీనివాసులు**

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 17: విద్యార్థులు ప్రణాళికతో చదువుకొని మంచి మార్కులు సాధించాలని డీఎస్పీ పల్లె శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఆయన నడింపల్లి ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు.. గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. యువకులు, విద్యార్థులు సోషల్ మీడియాలో తెలియని సైట్లకు దూరంగా ఉండాలని, ఒకవేళ మోసపోతే సైబర్ క్రైంకు ఫిర్యాదు చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షలు సమీపిస్తున్నందన ప్రత్యేక శ్రద్ధ వహించి చదవాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎండీ జాఫర్, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శి నిరంజన్, గ్రామ యువకులు, కృష్ణ, అజయ్, వెంకటయ్య పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం విజయవంతం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం విజయవంతమైంది. జిల్లా అధ్యక్షుడు లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో సంఘం ఆధ్వర్యంలో విద్యారంగ సమస్య పరిష్కారం కోసం, ప్రతిష్టకు భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా లక్ష్మీకాంత్, ప్రధాన కార్యదర్శిగా వెంకట్, ఉపాధ్యక్షుడిగా ఆంజనేయులు, కోములయ్య, కార్యదర్శిగా మల్లికార్జున్, కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నారాయణనమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

కోడేరు, ఫిబ్రవరి 17: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం తెలుగు భాషపై మండల స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. అంనతరం ఈ పోటీల్లో విజేతలుగా వారికి ఉపాధ్యాయులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ పోటీలలో మొదటి బహుమతి భవ్య తేజ రాజా పుల్, రెండో బహుమతి మౌనిక గురుకుల పాఠశాల కోడేరు, మూడో బహుమతి నందిని కేజీబీవీ కోడేరు గెలుచుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు ప్రభాకర్, కవిత తదితరులు పాల్గొన్నారు.

ఊరూవాడా పండుగలా..

- ఘనంగా గులాబీ బాస్ జన్మదిన వేడుకలు
- మొక్కలు నాటిన బీఆర్ఎస్ శ్రేణులు
- కేక్‌కట్ చేసి దవాఖానల్లో పండ్ల పంపిణీ

నాగర్‌కర్నూల్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి నివాసంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంతోపాటు, తెలకపల్లి మండలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మర్రి నివాసంలో కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు.. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన మహనీయుడన్నారు. బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, బాబురావు, రామకృష్ణారెడ్డి, రమేష్, ఖాజా ఖాన్, చంద్రశేఖర్‌రెడ్డి, తిరుమలయాదవ్, సురేందర్, సత్యం, పాండు, నరేందర్, గంగాధర్ పాల్గొన్నారు.

కల్వకుర్తి పట్టణంలో..

కల్వకుర్తి, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదినాన్ని మున్సిపాలిటీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి పంచుకున్నారు. కేసీఆర్ పుట్టిన రోజు వృక్షార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల సముదాయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమానికి అతిథులుగా మున్సిపల్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్ హాజరయ్యారు. కేసీఆర్ పాలనను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సూర్యప్రకాశ్‌రావు, జంగయ్య, బావండ్ల మధు, జనార్దన్‌రెడ్డి, గణేశ్, రాము, శ్రీశైలం, బోజిరెడ్డి, రంగారెడ్డి, వహీద్, షాహెద్‌పాల్గొన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, ఫిబ్రవరి 17: బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోళి శ్రీనివాస్ డ్డి అన్నారు. సోమవారం మండలంలోని కేసీఆర్ జన్మదినాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ పుట్టారాం డ్డి, మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్యగౌడ్, నిరంజన్, శేఖర్, మధుసూదన్ డ్డి, చంద్రమోహన్ రెడ్డి భాస్కర్‌రావు మాజీ సర్పంచులు అంజి నాయక్, వెంకటేశ్వర్‌రావు, తిర్మల్‌రావు, అంజయ్య, బాల్ లక్ష్మయ్య, సోమయ్య, ఎంపీటీసీలు హన్మంతు, లింగం, రాములు నాయకులు ఆనంద్, అశోక్, రాజు, దేవేందర్, పూరి రమేష్, కొండల్, రమేష్‌గౌడ్‌పాల్గొన్నారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 17: పట్టణంలోని ఎన్‌టీఆర్ చౌరస్తాలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమక్షంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. కార్యకర్తలు ఉత్సాహంతో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్టా శ్రీనివాసులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సాంబశివుడు, నాయకులు నరేందర్‌రెడ్డి, కాటం జంబులయ్య, బిజ్జ వేణు, సురేందర్‌రావు, డీకే మాదిగ, రాంచందర్‌యాదవ్, సింగిల్ విండో వైస్ ఛైర్మన్ శ్రీనివాసులు, శేఖర్, కలమంద శేఖర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి మండలంలోని బస్టాండ్ చౌరస్తాలో బీఆర్ఎస్ మండల ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. నాయకులు నాగరాజు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. మాజీ సర్పంచ్ నర్సింహ, మాజీ జెడ్పీటీసీ వెంకటయ్య, పరమేశ్వర్, రమేశ్, మల్లేశ్, శంకర్‌చారి, రాజశేఖర్, రాముయాదవ్, ప్రదీప్, రవి నాయక్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని మండలంలోని వివిధ గ్రామాలతో పాటు, మండలంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు పోతుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ సమీమంలో ఏర్పాటుచేసిన కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్, సురేందర్‌గౌడ్, విండో చైర్మన్ విజయరామారావు, నాయకులు ఎస్‌కే ఖాజా, గోపురాజు, రఫీ, అబ్దుల్ హుస్సేన్, డాక్టర్ బ్రహ్మయ్య, సుమన్‌గౌడ్, షాబుద్దీన్, సూదన్‌గౌడ్, రవి గౌడ్ నర్సింహ, రాంచందర్ నాయుడు ఉన్నారు.

కోడేరు మండలంలో..

కోడేరు, ఫిబ్రవరి 17: తెలంగాణ రాష్ట్ర తొలి సీఎం బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ జన్మదినాన్ని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు.. బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీశైలం, యాపచెట్టులాలు, రామకృష్ణ, బాలస్వామి, ఆది శ్రీనివాసులు, దర్గయ్య, వెంకట స్వామి, నిరంజన్, చంద్ర శేఖర్‌రెడ్డి, పర్వత్‌రెడ్డి, రాజు, ఆనంద్ పాల్గొన్నారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రహదారి కూడలిలో కేక్‌ను కట్ చేసి, మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్, పులెందర్ డ్డి, శేఖర్ డ్డి, మహేశ్వర్‌రెడ్డి, తిరుపతి యాదవ్, శ్రీను, శ్రీశైలం ఉన్నారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 17: కేసీఆర్ జన్మదినాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ శ్రేణులు భారీ కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్థానిక ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాగా కేసీఆర్ జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్‌లు కవిత, వేణుగోపాల్‌గౌడ్ తమ ఇంటి వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జోగు ప్రదీప్, మాజీ ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, విండో వైస్ చైర్మన్ రాందేవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, హుస్సెని, వెంకటస్వామి, స్వామి, జైపాల్‌రెడ్డి, రవినాయక్, హర్యానాయక్, తారా సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఊర్కొండపేటలో..

ఊర్కొండ, ఫిబ్రవరి17: మండలంలోని జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండల బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్‌చేసి పంచి పెట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటి వాటికి నీరు పోశారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు వీరారెడ్డితో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చారకొండ మండలంలో..

చార కొండ, ఫిబ్రవరి 17: తెలంగాణ ప్రదాత సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను మండలంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. బీఆర్ఎస్ హయాంలోనే అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేసి చరిత్రలో నిలిచారన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జంగయ్య, చండీశ్వర్ గౌడ్, నాయకులు రామకృష్ణ, కమలాకర్‌రావు, రమేశ్, సలీం, శ్రీనుగౌడ్, శ్రీశైలం, శివ గౌడ్, మహేశ్‌గౌడ్, ఈదమయ్య, సత్యంగౌడ్, జానపండు, జూమ్లా, కర్ణాకర్‌నాయక్, సరిరాంనాయక్ పాల్గొన్నారు.

అచ్చంపేట మండలంలో..

అచ్చం పేటటౌన్, ఫిబ్రవరి 17: పట్టణంలోని తెలంగాణా తల్లి విగ్రహం వద్ద మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సిం హాగౌడ్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు అమీనోద్దీన్ కేక్‌కట్ చేసి ఒకరి కొకరు తినిపించుకున్నారు కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శంకర్ మాదిగ, కౌన్సిలర్లు ఖాజా కుతుబుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అచ్చంపేట మండలం పెద్దతండాలో..

అచ్చం పేట రూరల్, ఫిబ్రవరి17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ మండల నాయకులు కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. అదేవిధంగా సింగార, పెద్దతండాలలో కేసీఆర్ చిత్రపటంతో కేక్ తయారు చేయించి అభిమానులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, శ్యాంసుందర్, రమేష్, తిరుపతి యాదవ్, గండి కోట శేఖర్, అంజియాదవ్ పాల్గొన్నారు.

లింగాల మండలంలో..

లింగాల, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా స్థానిక ఏకలవ్య కూడలిలో కేక్‌కట్ చేసి ఒకరి నొకరు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా సింగిల్ చైర్మన్ హన్మంతు డ్డి మాట్లాడుతూ.. కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకు అతీతంగా వివిధ సంక్షేమ పథకాలను అమలు చేసి అందరి మన్ననలు పొందారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తిరుపతయ్య, నాయకులు శ్రీనివాసులు, ఎల్లేష్, వీరస్వామి, శ్రీనివాసులు, స్వామి, రామకృష్ణ, సందీప్‌నాయక్ పాల్గొన్నారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదినాన్ని అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాలలో బీఆర్ఎస్ నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదర మండలంలోని స్థానిక ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు గోళి శ్రీనివాసులు, ఎల్లయ్య, జగన్, మల్లేశ్, బాల్‌నారాయణ, రామస్వామి, ముత్యాలు పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, ఫిబ్రవరి17: తెలంగాణ తొలి ముఖ్యమంతి కేసీఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు కేక్‌కట్ చేసి పంచి పెట్టారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరుణకార్‌రావు, వెంకటయ్య, నాగయ్య, రవిచంద్రా డ్డి, యూసుఫ్, తిరుపతయ్య, రాజేందర్‌గౌడ్, నాగయ్య, ముస్తాక్, సుల్తాన్, చందు, రాములు, స్వామి, రఫీ, అంకులయ్య ఉన్నారు.

వంగూరు మండలంలో..

వంగూరు ఫిబ్రవరి 17: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ జన్మదినం సందర్భంగా మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. అనంతరం బీఆర్ఎస్ శ్రేణులు టపాసులు కాల్చి డాన్సులు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. బీఆర్ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గణేశ్‌రావు, మార్కెట్ మాజీ వైస్ ఛైర్మన్ రాజేందర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నర్సింహా డ్డి, ఎల్లాగౌడ్, నాగేశ్, లక్ష్మణ్, నిరంజన్, సాయిబాబు, జంగయ్య పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

కొల్లాపూర్ మండలంలో..

అమ్రాబాద్‌లోపండ్లు పంపిణీచేస్తున్న నాయకులు

పెంట్లవెల్లిలో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బల్మూరు మండలంలో..

అచ్చంపేట మండలం సింగారంలో

లింగాలలో కేక్ తినిపించుకుంటున్న నాయకులు

కల్వకుర్తిలో డబుల్ ఇండ్ల లబ్ధిదారులతో కేక్ కట్ చేస్తున్న నాయకులు

వెల్దండ మండలంలో కేక్ కట్ చేస్తున్న గోళి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు

కోడేరులో కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బిజినేపల్లిలో కేక్ కట్ చేస్తున్ననాయకులు

ఊర్కొండ పేట జాతీయ రహదారిపై కేక్ కట్ చేస్తున్న నాయకులు

వంగూరు మండలంలో..

అచ్చంపేటలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చారకొండలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలకపల్లిలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

బస్సు సౌకర్యం కల్పించాలి

నాగర్‌కర్నూల్ రూరల్, ఫిబ్రవరి 17: జిల్లా కేంద్రంలోని నెల్లికొండ గేటు వద్ద ఉన్న ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారు బాబు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కళాశాలలకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ.. ఆర్టీసీ డిపోమేనేజర్ యాదయ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగారుబాబు, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ ప్రసాద్, మల్లేష్‌యాదవ్, శారద, శివ, రమేష్, శివ, భరత్, నరేష్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

లింగాల, ఫిబ్రవరి 17: మండలంలోని చెన్నంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాషపై విద్యార్థులకు పాటల కథలు, సామెతలు, పద్య పఠనం తదితర పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం సతీశ్‌కుమార్, సాయిజ్యోతి, ఖదీర్‌పాష పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా

కొల్లాపూర్ రూరల్, ఫిబ్రవరి 17: పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ఐక్యూ షీ నిర్వహణలో ఫాక్స్‌కాన్ కంపెనీ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్ అధ్యక్షతన జాబ్ మేళా విజయవంతంగా నిర్వహించారు. ఈ మేళాకు నియోజక వర్గంలోని విద్యార్థులు మొత్తం 95మంది రిజిస్ట్రేషన్ చేసుకుని అవసరమైన సర్టిఫికెట్స్‌తో హాజరయ్యారు. ఈ మేరకు.. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఫాక్స్‌కాన్ కంపెనీవారు కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కారక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటయ్య, ఎం. కురుమయ్య, రమేశ్‌కుమార్‌పాల్గొన్నారు.

నూనె గింజలను సాగు చేసుకోవాలి

బిజినేపల్లి, ఫిబ్రవరి 17: రైతులు నూనె గింజల పంటలను సాగు చేసుకుంటే తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించొచ్చని కృష